

కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్

పండంటి కాపురం

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: జి. హనుమంతరావు స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పి. లక్ష్మీదీపక్

సంగీతం: కోదండపాణి డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ: వి. యస్. ఆర్. స్వామి W.I.C.A

పూర్ణా రిలీజ్

నటీనటులు

కృష్ణ	విజయనిర్మల
యస్. వి. రంగారావు	దేవిక
గుమ్మడి	జమున
ప్రభాకరరెడ్డి	బి. సరోజాదేవి
రాజ్ బాబు	సంధ్యారాణి
రామ్మోహన్	పండరీబాయి
మిక్కిలినేని	సుజాత (నూతన తార)
అల్లు రామలింగయ్య	రాధాకుమారి

పొట్టిప్రసాద్ — శ్రీరాజ్ — వెంకన్నబాబు — భూసారపు
బాలకృష్ణ — మాలి — రాళ్ళబండి కామేశ్వరరావు
గణేశ్ — రామకృష్ణ — ఓ.యస్.ఆర్.
తదితరులు—

బాల తారలు :

బేబీ డాలీ — మాస్టర్ నరేష్‌కుమార్

సాంకేతిక నిపుణులు

కథ	ప్రభాకరరెడ్డి
మాటలు	మద్దిపట్ల సూరి
పాటలు	దాశరధి, సి. నారాయణరెడ్డి, కొసరాజు, గోపి, అప్పలాచార్య
సంగీతం	యస్. పి. కోదండపాణి
నేపధ్యగానం	సుశీల, ఘంటసాల, యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, కోదండపాణి, పుష్పలత, ఆనంద్
నృత్యాలు	చిన్ని - సంపత్, శీను
కళ	అనంతరామ్
దుస్తులు	ఎం. బాబూరావు
స్టంట్స్	రాఘవులు
అలంకరణ	సి. మాధవరావు, రమేష్, జయకృష్ణ
కేశాలంకరణ	తానారపు భాస్కరరావు
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్	యస్. పి. వెంకన్నబాబు
ఆఫీస్ మేనేజర్	ఐ. వెంకటేశ్వరరావు
స్టిల్స్	డి. రాదాకృష్ణమూర్తి
పబ్లిసిటీ డిజైన్స్	ఈశ్వర్
పబ్లిసిటీ ఇన్-ఛార్జి	మోహన్‌కుమార్
అడ్వర్టయిజింగ్ కన్సల్టెంట్స్	నవరంగ్, విజయవాడ-3
స్టూడియోస్	వాహిని, జెమిని, విక్రమ్
ఎడిటింగ్	కోటగిరి గోపాలరావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ	వి. యస్. ఆర్. స్వామి W. I. C. A.
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం	పి లక్ష్మీదీపక్
నిర్మాత	జి. హనుమంతరావు



పండంటి కాపురం

— కథా సంగ్రహం —

ఒక్కో ఆలయానికి ఒక్కొక్క మంటపం! ఒక్కో కాపురానికి
ఒక్కొక్క కట్టుబాటు!

ఈ పండంటి కాపురం ఓ పవిత్రమైన మంటపం.... నాలుగు స్తంభాల్లా నలుగురు అన్నదమ్ములు— నారాయణరావు, శ్రీనివాసరావు, మధు, రవి. ఆ కుటుంబానికి శ్రీనివాసరావు భార్య లక్ష్మి పైకప్పు!

స్తంభాలన్నిటి లక్ష్యం ఒకటే అయినా వాటి తీరుతెన్నులు వేరు! కోణాలు వేరు!

ఆ సంసారంలో శాంతి సౌఖ్యాలు అనంతం! పొరపొచ్చాలు శూన్యం!

అనుకోకుండా వచ్చిన భూకంపం ఆ మంటపాన్ని కదిలించి వేసింది.

ఏది ఆశించి తమ్ముడు శ్రీనివాసరావుకి పెళ్ళిచేశాడో, ఆ సౌఖ్యం తమ్ముడిలో చూడలేకపోయాడు నారాయణరావు — ఆ యింటి పెద్ద. ఏ పెద్దరికానికి తలవంచి లక్ష్మిని వివాహం చేసుకున్నాడో ఆ పెద్దరికానికి మనశ్శాంతి ప్రసాదించలేకపోయాడు శ్రీనివాసరావు.

ఎవరి కృషివల్ల తాను కలెక్టరు కాగలిగాడో ఆ పుణ్యమూర్తులను కష్టాలనుంచి గట్టెక్కించలేక, స్వార్థపరుడిగా చూడబడ్డాడు మధు. ఏ ముగ్గురన్నలూ సదా త్రిమూర్తుల్లా ఉండి కాపురాన్ని జయప్రదంగా సాగించాలని కడపటివాడు రవి కలలుకన్నాడో– ఆ ముగ్గురిలోనూ మార్పులుచూసి, ఆ కాపురాన్ని నిలబెట్టాలని అష్టకష్టాలు పడ్డాడు.

తల్లిగా, వదినగా, భార్యగా– చివరివరకూ ఆ కుటుంబ శ్రేయస్సు కోసం ప్రాకులాడిన లక్ష్మి విధి విసిరిన గాలితాకిడికి తట్టుకోలేక నలిగి పోయింది.

ఎందుకు ? ఎందుకిలా జరగాలి ? విధి నిర్ణయమా ?....

తెలిసో తెలియకో ఒకరు చేసిన పొరపాటు ఫలితమా ? ....

వివరాలు వెండితెరమీద....



రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : సుశీల, బాలసుబ్రహ్మణ్యం

యుగళగీతం

సుశీల : ఈనాడు కట్టుకున్న బొమ్మరిల్లూ
కావాలి ముందు ముందు పొదరిల్లు పొదరిల్లు

రవి : ఈ నాడు కట్టుకున్న బొమ్మరిల్లు
కావాలి ముందు ముందు పొదరిల్లు పొదరిల్లు

రవి : ఆశలే తీవెలుగా ఊసులే పూవులుగా
వలపులే తావులుగా అలరారు ఆ పొదరిల్లు

సుశీల : పగలైనా రేయైనా। ఏ ఋతువులోనైనా
కురిపించును తేనెజల్లు — పరువాల ఆ పొదరిల్లు ॥ఈనాడు॥

సుశీల : కళ్ళలో కళ్ళుంచీ, కాలమే కరిగించీ
అనురాగం పండించే - ఆ బ్రతుకే హరివిల్లు

రవి : నాదేవివి నీవైతే నీ స్వామిని నేనైతే
పచ్చని మనకాపురమే పరిమళాలు వెదజల్లు ॥ఈనాడు॥



రచన : దాశరథి   పాడినవారు : ఘంటసాల

బాబూ! వినరా! అన్నాతమ్ముల కథ ఒకటి
కలతలులేని నలుగురు కలసి సాగించారూ
పండంటి కాపురం ॥బాబూ॥

కన్నకలలు అన్నీకూడ కల్లలాయెనే
అన్నతమ్ము లొకటనుట అపహాసే ఆయెనే
గూటిలోని ఆ గువ్వలు ఎగిరిపోయెనే
స్వర్గమంటి ఇల్లంతా నరకంగా మారెనే ॥బాబూ॥

ఆ కలిమీ, ఆ చెలిమీ కధగామారె
కలతే మిగిలే ఈనాడు
ఏనాటికి ఏమౌనో ఎవరికి తెలుసూ?
విధిరాసిన రాతకు తిరుగే లేదూ॥ ॥బాబూ॥



రచన : కొసరాజు


పాడినవారు : సుశీల, బాలసుబ్రహ్మణ్యాం

రవి : ఏమమ్మా జగడాల వదినమ్మో
ఎగిరెగిరి పడతావు ఏందమ్మో

చిన్నారి పాపలూ
అందాల బొమ్మలూ
వాళ్ళ[illegible] హోయ్ హోయ్ హోయ్య ॥ఏమమ్మా॥

రవి : చిన్న వాళ్ళు కాకుండానే
పెద్ద వాళ్ళు అవుతారా
అల్లరేమి చెయ్యకుండా
నోరుమూసుకుంటారా

ఎవరినేమి అన్నారూ
ఎవరిసొమ్ము తిన్నారూ
చెయ్యి చేసుకుంటావా
ఆపవమ్మా నీ బుస బుసలూ.... ॥ఏమమ్మా॥



సుశీల : చదువుంటే చాలదూ, సంస్కారం వుండాలీ
మనుషుల్లో తిరిగేటప్పుడూ, మంచి మనసుకావాలీ
గర్వాన్ని వదలాలీ, కలిసి మెలిసి వుండాలీ
పుట్టింటికీ మెట్టినింటికీ వన్నెవాసి తేవాలీ ॥ఏమమ్మా॥

రవి : తల్లిని మరపించే తల్లీ, పినతల్లని అంటారే
పిల్లలు ఏ తప్పు చేసినా, సరిదిద్దాలంటారే

ఇద్దరూ : తల్లిని మరపించే తల్లీ, పినతల్లని అంటారే
పిల్లలు ఏ తప్పు చేసినా, సరిదిద్దాలంటారే

రవి : నీవే యిట్లుంటేనూ, లోకులు యిది వింటేనూ
అయ్యయ్యో మా అన్న గౌరవం గంగలోన కలిసేనూ

॥ఏమమ్మా॥





రచన : అప్పలాచార్య

డినవారు : సుశీల, ఎస్. పి. బాలసుబ్రమణ్యం, ఆనంద్,
పుష్పలత

ఆడిపాడే కాలంలోనే అనుభవించాలీ
తేనెలూరే ప్రాయంలోనే తోడుకావాలీ
వయసు పోతే మళ్ళీరాదు
సిగ్గుపడితే లాభంలేదు – ఏకమౌదామా॥ ॥ఆడిపాడే॥

శీల : వినోదాల వింతమైకం
పొంగింది గుండెలోనా
గులాబీల పాన్పుపైనా వాలాలనీ



రవి : హుషారైన కోర్కె రేపీ
ఊరించే చిన్నదానా
నీకు తోడు నేనురానా
నేడె నిన్ను దోచుకోనా– ॥ఆడిపాడే॥

ఆశా : పువ్వుల బాణం తగిలిందీ
చిరునవ్వుల వలలో తోసిందీ
సంజీవి : తియ్యని బాధే రగిలిందీ
నునువెచ్చని కౌగిలి కోరిందీ ॥ఆడిపాడే॥

రవి : ఓ సొగకళ్ళదానా!
పగడాల బుగ్గపైనా
నా చూపు చిక్కుకోనీ – రానన్నదే –


సుశీల : ఇలా చెయ్యి వేసి వేసీ
ఏమాయ చేసినావో
లోలోన నవ్వుకుంటూ
నీలోనే దాగినాసూ – ॥ఆడిపాడే॥

రచన : గోపి   పాడినవారు : సుశీల, కోదండపాణి

ఇదిగో దేవుడు చేసిన బొమ్మా
ఇదినిలిచేదేమో మూడురోజులూ
బంధాలేమో పదివేలూ –   ॥ఇదిగో॥

నదిలో నావా ఈబ్రతుకూ
దైవం నడుపును తనబసకూ
అనుబంధాలూ ఆనందాలూ
తప్పవులేరా కడవరకూ   ॥ఇదిగో॥

రాగం ద్వేషం రంగులురా
భోగం భాగ్యం తళుకేరా
కునికే దీపం తొణికే ప్రాణం
వెలిగే కాలం తెలియదురా–   ॥ఇదిగో॥




రచన : దాశరథి　　　　పాడినవారు : ఘంటసాల

బాబూ! వినరా! అన్నాతమ్ముల కథ ఒకటీ
కలతలులేనీ నలుగురు కలసీ సాగించారూ
పంటంటి కాపురం　　　　॥బాబూ॥

ఒక్కమాటపై ఎపుడూ నిలిచారు వారు!
ఒక్కబాటపై కలసీ నడిచారు వారు!
అన్నంటే తమ్ములకూ అనురాగమే
అన్నకూ తమ్ములంటే అనుబంధమే　　　　॥బాబూ॥

చల్లని తల్లి ఆ యిల్లాలు
యింటికి వెలుగై నిలిచేనూ
పిల్లలకూ పెద్దలకూ తల్లి వంటిదీ
ఆ యిల్లు ఆమెతో స్వర్గమైనదీ　　　　॥బాబూ॥

అన్న మనసులో వున్నవి ఎన్నోకోరికలూ
తమ్ములకూ జరగాలి పెళ్ళి పేరంటాలు
పిల్లలతో ఆ యిల్లు పిలసిల్లాలీ
కలకాలం ఈలాగే కలిసి వుండాలీ　　　　॥బాబూ॥



శ్రీ　　　　　పాడినవారు : సుశీల

మనసా! కవ్వించకే నన్నిలా
ఎదురీదలేకా కుమిలేను నేనూ
సుడిగాలిలో చిక్కినా నావనూ　　　　॥మనసా॥

ఆనాడు వెన్నెలనేనై కరిగాను కౌగిలిలోనా
ఈనాడు చీకటిలాగా మిగిలాను చీకటిలోనా
నేనోడిపోయీ గెలుపొందినానూ
గెలిచానని నవ్వనా? ఏడ్వనా?　　　　॥మనసా॥

ఎగిరింది కడలీ కెరటం ఆ నింగి స్నేహం కోసం
ఏనాటికైనా అవి చేరువౌనా
కెరటానికీ, నింగికీ స్నేహమా　　　　॥మనసా॥

మోముపై ముంగురులేమో
పసివాడి మల్లియలాయే
గుండెలోన కోరికలన్నీ
కన్నీటి చారికలాయే
ఏ తీవెకైనా కావాలి తోడు
నా జీవితం శాపమా! పాపమా!　　　　॥మనసా॥



శ బ్ద గ్ర హ ణం

మాటలు	వి. బి. సి. మీనన్ (వాహినీ), విమలన్ (జెమినీ)
పాటలు	ఏ. ఆర్. స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
	పి. వి. కోటేశ్వరరావు (జెమినీ)
రీ-రికార్డింగ్	ఏ. ఆర్. స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
అవుట్ డోర్ యూనిట్	శారదా ఎంటర్ ప్రైజెస్
ప్రొడక్షన్ మేనేజర్స్	శ్రీనివాసశర్మ, పట్టాభి, రామారావు
అసోసియేట్ డైరెక్టర్స్	జి. కేశవరావు, పి. బ్రహ్మానందరావు, &
	యస్. రామచంద్రరావు
ఆపరేటివ్ కెమెరామన్	పి. గోపాలకృష్ణ
అసోసియేట్ ఎడిటర్	రామచంద్రయ్య

సహాయకులు

దర్శకత్వం	శేషు
కెమెరా	యస్. గోపాల్ రెడ్డి
సంగీతం	నాగరాజన్
మేకప్	సత్యం, చంద్ర, రాము
దుస్తులు	మస్తాన్, కె. ఈశ్వరరావు, చిట్టి
ప్రొడక్షన్	వెంకటేష్, గోపాల్, తంగవేలు, తంగయ్య, వేలు
డ్రైవర్స్	అప్పారావు, సత్యం, రామదాసు, నటరాజన్,
	కృష్ణ, గౌస్, కాంతారావు
ఎడిటింగ్	నాగేశ్వరరావు, సత్యం

ప్రాసెసింగ్

జెమిని కలర్ లేబొరేటరీ

కాంతి ప్రెస్, విజయవాడ-2. ఫోన్ : 75447

